ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 27.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. అన్ని రాష్ట్రాల ఉమ్మడి సహకారంతోనే వికసిత్ భారత్ 2047 సాకారమవుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గొర్రెల పంపిణి కార్యక్రమంలో 7 వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు.
3. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు ప్రధానమంత్రిని అభ్యర్థించారు.
4. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఆలోచనలను దేశ, విదేశాల్లోని ప్రజలతో పంచుకోనే 'మన్ కీ బాత్ ' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

**PM-COUNCIL:**

వికసిత్ భారత్ @ 2047 అనేది ప్రతి భారతీయుడి ఆకాంక్ష అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. నీతి ఆయోగ్ ఛైర్మన్ కూడా అయిన ప్రధానమంత్రి 9వ పాలక మండలి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రజలతో నేరుగా అనుసంధానమై ఉండడం వలన రాష్ట్రాలు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని లక్ష్యాలు సాధించాలని అన్నారు. అన్ని రాష్ట్రాల ఉమ్మడి సహకారంతోనే వికసిత్ భారత్ 2047 లక్ష్యం సాకారమవుతుందని అన్నారు. వికసిత్ రాష్ట్రాలే వికసిత్ భారత్ అని ఆయన పేర్కొన్నారు. అనేక మార్పులకు, కొత్త సాంకేతికతకు విశ్వ వ్యాప్త రాజకీయాలతో పాటు అనేక అవకాశాలు ఈ దశాబ్దం చిరునామాగా మారిందని

అన్నారు. భారత్ అంతర్జాతీయ పెట్టుబడులకు అనువుగా రాజకీయాలను మలచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మలచడానికి ఇదొక సోపానమని ఆయన అన్నారు. నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశం రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో ఈ సాయంత్రం ముగిసింది. ఈ సమావేశంలో పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన ముఖ్యమంత్రులు, లెఫ్ట్ నెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులు, ఎక్స్ అఫిషియో సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరి, పలువురు నీతి ఆయోగ్ సభ్యులు పాల్గొన్నారు. భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తయారుచేయడం కోసం వికసిత్ భారత్ @ 2047 అనేది ఈ సమావేశం ఇతివృత్తంగా ఉంది.

**NSD**

**CM ASSEMBLY:**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గొర్రెల పంపిణి కార్యక్రమంలో 7 వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీలో ఈరోజు బడ్జెట్ పై జరిగిన చర్చ సందర్భంగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు బడ్జెట్ అంతా తప్పుల తడకగా ఉందని వ్యాఖ్యానించడంపై ముఖ్యమంత్రి స్పందించారు. లక్షలు విలువ చేసే ఔటర్ రింగ్ రోడ్ ను కేవలం 7 వేల కోట్ల రూపాయలకు అమ్మేశారని అన్నారు. అంతేకాకుండా గత పదేళ్లలో పాలమూరులో ఒక నీటి పారుదల ప్రాజెక్ట్ కూడా పూర్తి కాలేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు హయాంలో రంగారెడ్డి జిల్లాలోని కోట్ల రూపాయల భూములు అమ్మేశారని, గుజరాత్ లోని సూరత్ నుంచి నాణ్యతలేని చీరలను తెచ్చి రాష్ట్రంలో బతుకమ్మ చీరల పథకంలో పంపిణి చేశారన్నారు. బతుకమ్మ చీరల పథకం, గొర్రెల పంపిణి పథకాల్లో జరిగిన అవినీతిపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అని ఆయన హరీష్ రావును ప్రశ్నించారు.

**PN**

PETITION

తెలంగాణ కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు ప్రధానమంత్రికి ఒక అందజేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి హైదరాబాద్ లో మాట్లాడుతూ తెలంగాణ హక్కుగా రావాల్సిన అనేక అంశాలు లేఖలో ప్రస్తావించామని, న్యాయంగా రావాల్సిన నిధులు ప్రధాన మంత్రిని కోరామని అన్నారు. మెదక్ BJP పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావ్ తెలంగాణ కు అన్యాయం జరగలేదని అనడం హాస్యాస్పదంగా ఉందని చెప్పడం తప్పుదారి పట్టించే విదంగా మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కాజీపేట లో రైల్వే కోచ్ తయారీ కేంద్రం , బయ్యారంలో ఇనుప పరిశ్రమ , ఐఐఎం, ఐటీఐఆర్, పాలమూరు రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టు కు జాతీయ హోదాతో పాటు పలు హామీలు ఇచ్చారని ఆయన అన్నారు.బీజేపీ ఎంపీ లు తెలంగాణ కు హక్కుగా రావాల్సిన వాటిపై పోరాటాలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ని విమర్శించడం విడ్డూరంగా ఉంది అన్నారు.

PN

**HARISH REVISED:**

ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర శాసనసభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ సత్య దూరంగాను, అవాస్తవంగాను ఉందని సీనియర్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు హరీష్ రావు అన్నారు. మొత్తం బడ్జెట్ అంతా గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన విజయాలను తూర్పార పట్టినట్టుగా ఉందని ఆయన విమర్శించారు. రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ పై జరిగిన సాధారణ చర్చను ప్రారంభిస్తు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మొత్తం బడ్జెట్ ప్రసంగం అంతా పరిశీలిస్తే ప్రజలకు ఏం చేయబోతున్నారో తెలియజేయకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన విజయాలను విమర్శించడానికే అన్నట్లు ఉందని అన్నారు.

**DESK**

**JOSHI:**

2024-25 వార్షిక బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి, సూక్ష్మ, మధ్య తరహా సంస్థలు మధ్య తరగతి వర్గాలపై దృష్టి సారించిందని కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. ఈరోజు మధ్యాహ్నం హైదరాబాద్ లో మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ... బడ్జెట్ అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించడం జరిగిందని అన్నారు.  ప్రభుత్వం  రైతుల సంక్షేమం కోసం పలు నిర్ణయాలు తీసుకుందని ఆయన అన్నారు.

**MSL**

**రాందాస్ అథవాలే**

కేంద్ర బడ్జెట్ లో అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చామ  ని కేంద్ర  సామాజిక న్యాయ సాధికారత శాఖ మంత్రి రాందాస్ అథవాలే అన్నారు. మెదక్  జిల్లా కేంద్రంలో  ఈరోజు  విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రైతులు, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులకు మేలు చేసే లా ఉన్నాయని, ముద్ర యోజన కింద చిరు వ్యాపారులకు ఎలాంటి గ్యారెంటీ లేకుండా బ్యాంకుల ద్వారా అందించే రుణ సహాయం 20 లక్షల  రూపాయల కు పెంచామని , జన్ దన్ యోజన కింద 21 కోట్ల మందికి బ్యాంక్ అకౌంట్ లు తెరవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

పిటిసి, మెదక్

**BANDI SANJAY:**

రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో కేంద్రానికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టడాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ లో ఈరోజు మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర బడ్జెట్ లో 1.9 లక్షల కోట్ల రూపాయలు కేంద్రం నుంచి అందనున్నాయని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి తీర్మానాన్ని ఎలా ఆమోదిస్తుందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీల అమలులో

తమ వైఫల్యాన్ని ప్రజల దృష్టి నుంచి మరల్చడానికి కాంగ్రెస్ ఇలాంటి నాటకాలకు తెరదీసిందని అన్నారు.

**PTC**

**మౌలిక సదుపాయాలు**

బడ్జెట్లో హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలకు 10 వేల కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. నగర అభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిధులు కేటాయించడం జరిగిందని వివరించారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడిన ఆయన... కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ నగరం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారని... గతంలో టూరిజం మంత్రిగా హైదరాబాద్కు ఒక్క రూపాయి తీసుకురాలేదని విమర్శించారు. హైదరాబాద్ నగరానికి కేంద్రం ఏం ఇస్తుందో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

HYD –PTC

RDS కాల్వ

జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గంలో ఖరీఫ్ సాగు చేయడానికి వీలుగా RDS కాలువ నుంచి నీటిని విడుదల చేశారు. సింధనూర్ వద్ద ఏఐసీసీ కార్యదర్శి , మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ లిఫ్ట్ ఎత్తి RDS కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమానికి పెద్ద పీట వేశారని అన్నారు.

PTC, GADWAL

**PM MANN KI BAAT:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకోనే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. నెలవారీ రేడియో కార్యక్రమంలో ఇది 112వ సంచిక అవుతుంది. మోదీ వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది రెండ వ సంచిక . ఈ కార్యక్రమం ఆకాశవాణి దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్ , AIR న్యూస్ వెబ్‌సైట్ Newsonair మొబైల్ యాప్‌లో ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ప్రసారమైన వెంటనే ప్రసంగ తెలుగు అనువాదాన్ని ఆకాశవాణి ప్రసారం చేస్తుంది. తెలుగు అనువాదం తిరిగి రేపు రాత్రి 8 గంటలకు పున ప్రసారమవుతుంది.

**NSD**

**మెజిస్ట్రేట్ కోర్టు**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై తులసి కాటేజ్ ప్రాంగణంలో ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు భవనాన్ని హైకోర్టు జడ్జి టీవీ వేణుగోపాల్ ప్రారంభించారు. యాదగిరిగుట్ట రాజపేట మండలం సంబంధించిన సివిల్ క్రిమినల్ కేసులు ఈ కోర్టు పరిధిలోకి రానున్నట్లు వెల్లడించారు. ఈ కోర్టుకు తాత్కాలిక న్యాయమూర్తిగా ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సూర సుమలత బాధ్యతలు స్వీకరించారు.

పిటిసి, యాదాద్రి భువనగిరి

**JUSTICE SURYA KANT:**

ఎల్లుండి నుండి ఆగస్ట్ 3వ తేది వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక లోక్ అదాలత్ వారోత్సవాల్లో కక్షిదారులు పాల్గొనాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ పిలుపునిచ్చారు. ఈరోజు ఆయన మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ... రాజీ పరిష్కారానికి యోగ్యమైన వివాహ, ఆస్థి తగాదాలు, వాహన ప్రమాదాల క్లైమ్ లు ఉద్యోగ, శ్రామిక వివాదాలు, భూసేకరణ పరిహారాలు వంటి అనేక వివాదాలను సుప్రీంకోర్టు నిర్వహించే ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో పరిష్కరిస్తారని తెలిపారు.

**NSD**

**ఉద్యోగులకు ప్రశంశా పత్రాలు**

ప్రమాద రహిత వారోత్సవాల సందర్భంగా  ఫిబ్రవరి నుండి జూన్ వరకు టీఎస్ఆర్టీసీ సంస్థకు అత్యధిక ఆదాయం సమకూర్చిన కండక్టర్లకు అత్యధిక డీజిల్ ఆదా చేసిన డ్రైవర్లకు, బస్సులను మంచి మెంటనేన్స్ చేసిన మెకానిక్ లకు నిర్మల్  పట్టణ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి ఈరోజు ప్రశంశ పత్రాలు అందచేశారు.

**పిటిసి, నిర్మల్**

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 27th JULY, 2024**

**SDP: MGL** **PAGE NO: 01**

**Justice Surya Kant**: Supreme Court Judge Justice Surya Kant has invited citizens to participate in upcoming Special Lok Adalat week, scheduled from Monday till 3rd of August. Talking exclusively to Akashvani News, Justice Surya Kant said cases having elements of settlement including matrimonial and property disputes, motor accident claims, land acquisition compensation, service and labour issues etc. would be taken up in the Special Lok Adalat of the Supreme Court. NSD--6

**PM - COUNCIL**: Prime Minister Narendra Modi has said that Viksit Bharat @ 2047 is ambition of every Indian. Addressing the 9th Governing Council Meeting of NITI Aayog today, Modi said that States can play an active role to achieve this aim as they are directly connected with the people. The Prime Minister said, the dreams of Viksit Bharat @ 2047 can be fulfilled with the combined effort of all States. He said Viksit States will make Viksit Bharat. He said, this decade is of changes, technological and geo-political and also of opportunities. The Prime Minister said, India should grab these opportunities and make the policies conducive for international investments. He said, this is the stepping stone for progress to make India a developed nation. The Governing Council Meeting of NITI Aayog is underway at Rashtrapati Bhavan Cultural Centre. Modi who is also the Chairman of NITI Aayog is chairing the meeting. Chief Ministers and Lieutenant Governors of States and Union Territories, Union Ministers as Ex-officio Members and Special Invitees, and the Vice Chairman, Suman Bery and Members of NITI Aayog are attending the meeting. The theme of this year's meeting is ‘Viksit Bharat@2047’, with a central focus on making India a developed nation. NSD---16